PVR ఆర్.కె. - బంజారాహిల్స్	మంజీరామాల్ - కూకట్‌పల్లి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR గలేరియా - పంజాగుట్ట	మంత్రామాల్- అత్తాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	సుధా - శాలిబండ	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి
PVR పివిఆర్ - ఎర్రమంజిల్	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	స్కైమాల్ - సనత్‌నగర్
PVR పివిఆర్ - ముసారాంబాగ్	సినీ ప్లానెట్ - కొంపల్లి	టివోలి - సికింద్రాబాద్
PVR ప్రెస్టన్‌మాల్ - గచ్చిబౌలి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR అట్రియమ్ - గచ్చిబౌలి	ఏషియన్ రాధిక - కాప్రా	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ఎస్2 నోము - మల్లాపూర్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	షా షహెన్‌షా - చింతల్
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎంజిఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	మూవీమ్యాక్స్ - మౌలాలి
ఎం.పి మాల్ - కాచిగూడ	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	జె.పి.సినిమాస్ - చందానగర్
		మరియు మీ అభిమాన థియేటర్లలో

GLOBAL CINEMAS LLP

ఈనెల 16న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	నెక్లెస్ సత్వ - కవాడిగూడ	సినిమాస్ - బాలానగర్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	సినిమాస్ - చందానగర్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	మంజీరామాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీనరసింహ - మియాపూర్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	మంత్రామాల్- అత్తాపూర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	సుధా - శాలిబండ	మూవీటైమ్ - అమీర్‌పేట
PVR గలేరియా - పంజాగుట్ట	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	స్కైమాల్ - సనత్‌నగర్
PVR పివిఆర్ - ఎర్రమంజిల్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	టివోలి - సికింద్రాబాద్
PVR పివిఆర్ - ముసారాంబాగ్	సినీ ప్లానెట్ - కొంపల్లి	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR ప్రెస్టన్ మాల్ - గచ్చిబౌలి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR అట్రియమ్ - గచ్చిబౌలి	ఏషియన్ రాధిక - కాప్రా	షా షహెన్‌షా - చింతల్
PVR ఎస్2 నోము - మల్లాపూర్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎంజిఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	మూవీమ్యాక్స్ - మౌలాలి
ఎం.పి మాల్ - కాచిగూడ	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	జె.పి.సినిమాస్ - చందానగర్
జిఎస్ఎమ్ - మదీనగూడ		మరియు మీ అభిమాన థియేటర్లలో

BHAVANI FILMS 9848028739






తెలంగాణ శాసనసభ బడ్జెట్ సమావేశాలు శనివారం కొనసాగాయి. సమావేశానికి ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో పాటు ఉమ్మడి పాలమూరు జిల్లా పరిధిలోని ఎమ్మెల్యేలు హాజరయ్యారు. వారిలో మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఉన్నారు.






మార్మోగిన హనుమాన్ నామస్మరణ

- ముగిసిన అభయాంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు
- చివరి రోజు పోటెత్తిన భక్తులు
- క్యూలైన్‌లో గంటల పాటు నిరీక్షణ

ఊర్కొండ, ఫిబ్రవరి 10 : నాగర్‌కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలంలోని ఊర్కొండపేట అభయాంజనేయ స్వామివారి బ్రహ్మోత్సవాలు శనివారం ముగిశాయి. ఈ సందర్భంగా ఆలయానికి భారీగా భక్తులు తరలిరావడంతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. జైశ్రీరాం, జైహనుమాన్ నామస్మరణతో ఆలయ పరిసరాలు మారుమోగాయి. వారంరోజుల పాటు జరిగిన ఉత్సవాలకు తండోపతండాలుగా భక్తులు వచ్చి స్వామిని దర్శించుకొని మొక్కులను చెల్లించుకున్నారు. బ్రహ్మోత్సవాల చివరి రోజు స్వామి దర్శనం కోసం భక్తులు క్యూలైన్‌లో గంటల పాటు నిరీక్షించాల్సి వచ్చింది. ఉదయం స్వామివారికి అర్చకులు ప్రత్యేక పూజలు, చక్రతీర్థ స్నానం, అభిషేకం, అష్టోత్తర నామాలు, మంత్రపుష్పం నిర్వహించారు. సాయంత్రం ఉత్సవ విగ్రహం ఆలయం నుంచి ఊర్కొండపేట కేశే. చిరివెళ్లి కృష్ణమూర్తిశర్మ అర్చకుల గృహానికి మంగళహారతులు, వాయిద్యాలతో చేరటంతో బ్రహ్మోత్సవాలు ముగిశాయి. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఈవో సత్యచంద్రారెడ్డి, పాలక మండలి సభ్యులు పర్యవేక్షించారు. బ్రహ్మోత్సవాల్లో అవాంచనీయ ఘటనలు జరుగకుండా ఎస్సై వీరబాబు ఆధ్వర్యంలో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. వైద్యాధికారులు ప్రసాద్, రామచంద్రారెడ్డిలు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఆయా కార్యక్రమాల్లో పాలక మండలి సభ్యులు మనోహర్‌రెడ్డి, నర్సిరెడ్డి, రమేష్‌నాయక్, గోపాల్, అశోక్, చంద్రయ్య, సంగప్పగౌడ్, అంజయ్యగౌడ్, మల్లేష్‌యాదవ్, లక్ష్మమ్మ, సువర్ణ ఆలయ సిబ్బంది శ్రీనివాస్‌రెడ్డి, వరలక్ష్మీ, శ్రీశైలం, రవికుమార్, అర్చకులు దత్తాత్రేయశర్మ, ప్రవీణ్‌శర్మ, శ్రీనివాస్‌శర్మ, మహేష్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.



పల్లకీలో ఊరేగింపుగా ఊర్కొండపేట అర్చకుల గృహానికి వస్తున్న స్వామివారు



నేటి ఐదో తరగతి ఉమ్మడి ప్రవేశ పరీక్షకు సర్వం సిద్ధం

మన్ననూర్, ఫిబ్రవరి 10 : మన్ననూరు పీటీజీ గురుకుల విద్యాలయం, సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాల పరీక్ష కేంద్రాల్లో ఐదో తరగతి ఉమ్మడి ప్రవేశ పరీక్షను ఆదివారం ఉదయం 11 గంటలకు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని, విద్యార్థులు తొమ్మిది గంటల వరకే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని గురుకులాల ప్రిన్సిపాళ్లు పద్మావతి, రూపాదేవిలు తెలిపారు.



ఉమ్మడి పాలమూరులో
ఆర్డీవో, అడిషనల్ కలెక్టర్ల నియామకం

- మహబూబ్‌నగర్ ఆర్డీవోగా రంగనాథ్‌రావు, నాగర్‌కర్నూల్ ఆర్డీవోగా సురేశ్

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 10 : ఉమ్మడి పాలమూరు జిల్లాలోని పలు జిల్లాలకు అడిషనల్ కలెక్టర్, భూసేకరణ కలెక్టర్‌లను నియమించారు. ఈమేరకు ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. మహబూబ్‌నగర్‌కు ఆర్డీవోగా వై.రంగనాథరావు, నాగర్‌కర్నూల్ ఆర్డీవోగా ఆసిఫాబాద్ ఆర్డీవో కడం సురేశ్‌ను నియమించారు. గద్వాల రెవెన్యూ అడిషనల్ కలెక్టర్‌గా మునిసిన వెంకటేశ్వర్లు, వనపర్తి రెవెన్యూ అడిషనల్ కలెక్టర్‌గా మహ్మద్ అసదుద్దీన్, మహబూబ్‌నగర్ భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా ఏ.నిర్మల, గద్వాల భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా టి.శ్రీనివాసరావు, నాగర్‌కర్నూల్ భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా ఎస్ఆర్ సరిత, నాగర్‌కర్నూల్ ఎంజీకేఎల్ఐ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా బి.అరుణరెడ్డిలను నియమించారు.

ప్రశాంతంగా ముగిసిన నవోదయ ప్రవేశ పరీక్ష

బిజినేపల్లి, ఫిబ్రవరి 10 : వట్టెం జవహర్ నవోదయ విద్యాలయంలో 9వ, 11వ తరగతుల్లో ప్రవేశం పొందేందుకు నిర్వహించిన ప్రవేశ పరీక్ష శనివారం ప్రశాంతంగా ముగిసిందని పరీక్షల నిర్వహణ అధికారి వడ్ల భాస్కరాచారి తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా తొమ్మిదవ తరగతి ప్రవేశ పరీక్షకు 1,704 మంది దరఖాస్తు చేసుకోగా 1,240 మంది విద్యార్థులు హాజరయ్యారని, 11వ తరగతి ప్రవేశ పరీక్షకు 2,041 మంది దరఖాస్తు చేసుకోగా 1,663 మంది హాజరయ్యారు. 3,745 మంది విద్యార్థులకు గాను 77 శాతం 2,903 మంది విద్యార్థులు హాజరైనట్లు ఆయన పేర్కొన్నారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగేందుకు కృషి చేసిన పోలీసు సిబ్బంది, వివిధ జిల్లాల విద్యాశాఖ అధికారులు, వైద్య శాఖ సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

లింక్ పేరుతో డబ్బులు డ్రా

- సైబర్ క్రైం నమోదు

జడ్చర్ల, ఫిబ్రవరి 10 : మీకు క్రెడిట్ కార్డు మంజూరీ అయ్యింది.. కార్డును కొరియర్ బాయ్‌తో పంపిస్తున్నాను.. కార్డు తీసుకునేందుకు లింక్ పంపిస్తున్నాను.. ఐడీ నెంబరు చెప్పండంటూ నమ్మబలికించి, బ్యాంకు ఖాతాలో నుంచి రూ.ఒక లక్షకు పైగా డ్రా చేసిన సంఘటన మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో చోటుచేసుకుంది. జడ్చర్ల ఎస్సై చంద్రమోహన్ తెలిపిన వివరాల ప్రకారం.. జడ్చర్ల పట్టణంలోని వెంకటేశ్వరకాలనీలో కడప జిల్లా బద్వేల్ ప్రాంతానికి చెందిన వెంకటేశ్వర్లు నివాసం ఉంటున్నాడు. గతనెల 28న ఓ ఆగంతకుడు ఫోన్ చేసి క్రెడిట్ కార్డు పేరుతో లింక్‌ను పంపించి వేర్వేరు రెండు ఖాతాల నుంచి వరుసగా రూ.9699, రూ999, రూ1,06,998 డబ్బులను డ్రా చేశాడు. వెంటనే మోసపోయినట్లుగా గుర్తించిన బాధితుడు సైబర్‌క్రైం నెంబరు 1930 కు కాల్ చేసి ఫిర్యాదు చేశాడు. అందుకు సంబంధించి శనివారం జడ్చర్ల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై వివరించారు.

గుండెపోటుతో ఉపాధ్యాయుడి మృతి

- పాఠశాలలో విధులు నిర్వహిస్తుండగానే ఘటన



అంజిలయ్య (ఫైల్)

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, ఫిబ్రవరి 10 : గుండెపోటుతో ఉపాధ్యాయుడు సందోళ్ళ అంజిలయ్య(52) మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే.. మహబూబ్‌నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలం నంచర్ల ప్రాథమికోన్నత పాఠశాలలో అంజిలయ్య సెకండరీ గ్రేడ్ టీచర్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. కొంతకాలంగా డీఈవో మౌఖిక ఆదేశాల మేరకు అదే మండల పరిధిలోని షేక్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్నాడు. శనివారం షేక్‌పల్లి పీఎస్‌లో విధులు నిర్వహిస్తుండగా మధ్యాహ్నం రెండు గంటల సమయంలో ఛాతిలో నొప్పి వస్తుందని తోటి ఉపాధ్యాయులకు తెలిపాడు. వెంటనే వారు ఓ వాహనంలో మహబూబ్‌నగర్ ఆసుపత్రికి తరలించారు. అంతలోనే మృతి చెందినట్లు ఉపాధ్యాయులు, ఎంఈవో వెంకటయ్య తెలిపారు. అంజిలయ్యది మహమ్మదాబాద్ మండలం గాదిర్యాల్ గ్రామం కాగా, మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని మదుగునగర్‌లో నివాసం ఉంటున్నాడు. మృతుడికి గతంలోనూ గుండెనొప్పి రాగా సర్జరీ జరిగినట్లు కుటుంబీకులు తెలిపారు. ఉపాధ్యాయుడి మృతి పట్ల డీఈవో రవీందర్, ఎంఈవో, పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు సంతాపం వ్యక్తం చేశారు.

క్రిమి సంహారక మందు తాగి యువకుడి ఆత్మహత్య

రాజోలి, ఫిబ్రవరి 10 : క్రిమిసంహారక మందు తాగి యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన జోగుళాంబ గద్వాల జిల్లాలోని రాజోలి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. రాజోలి ఎస్సై జగదీశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలోని బోయలగూడెంకు చెందిన తెలుగు వీరేష్(22)కు సంవత్సరం కిత్రం రాజోలి గ్రామానికి చెందిన భారతితో వివాహం జరిగింది. ఇటీవల ఆమెకు కూతురు జన్మించడంతో తల్లి గారి ఇంటికి వచ్చింది. శుక్రవారం పొలానికి వెళ్లకుండా వీరేష్ ఇంట్లోనే ఉండడంతో కుటుంబీకులు మందలించారు. దీంతో మనస్తాపం చెందిన వీరేష్ ఇంట్లో ఉన్న పురుగుల మందు తీసుకుని రాజోలికి బయలుదేరాడు. శుక్రవారం మధ్యాహ్నం సమయంలో మార్గమధ్యలోనే పురుగుల మందు తాగి, రాజోలిలోని తన భార్య, కూతురిని చూసేందుకు అత్తమామల ఇంటికి వచ్చాడు. కొద్దిసేపటికే కుప్పకూలి కింద పడటంతో వారు శాంతినగర్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. మృతుడి తండ్రి తెలుగు రామస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

గొర్రెల దొంగ పరార్

ఇటిక్యాల, ఫిబ్రవరి 10 : గొర్రెలు ఎత్తుకెళుతున్నట్లు అనుమానించిన గ్రామస్థులు నిందితుడిని పట్టుకునే లోపు గొర్రెలను వదిలిపెట్టి పరారైన సంఘటన శనివారం ఇటిక్యాల మండలంలోని షాబాద గ్రామంలో చోటు చేసుకొంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలో ఓ వ్యక్తి అనుమానాస్పదంగా ద్విచక్ర వాహనంపై రెండు గొర్రెలను వేసుకొని అడ్డదారిలో వడ్డేపల్లి మండలం జక్కిరెడ్డిపల్లి గ్రామం వైపు నుంచి షాబాద గ్రామంలోకి రాగా గ్రామస్థులకు అనుమానం వచ్చి గొర్రెల విషయం ఆరా తీశారు. సరైన సమాధానం చెప్పకుండా గొర్రెలను అక్కడే వదిలి ద్విచక్ర వాహనంపై పారిపోయినట్లు గ్రామస్థులు తెలిపారు. ఇతడు గతంలో కూడా దొంగతనాలు చేస్తుండే వాడని అనుమానం వ్యక్తం చేశారు. కాగా, గొర్రెల దొంగతనం విషయంపై ఇటిక్యాల పోలీసులను వివరణ కోరగా ఎలాంటి ఫిర్యాదు అందలేదని వారు తెలిపారు.

ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

- సోదరుల ఫిర్యాదుపై కేసు నమోదు

అలంపూర్ చౌరస్తా, ఫిబ్రవరి 10 : ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన జోగుళాంబ గద్వాల జిల్లా అలంపూర్ పట్టణంలోని అంబేడ్కర్ కాలనీలో చోటు చేసుకుంది. ఎస్సై నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. కాలనీకి చెందిన బండారి ప్రసాద్(38), సుగుణమ్మ దంపతులు వ్యవసాయ కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. గత రెండేళ్లుగా భార్యాభర్తలు తరచూ గొడవ పడుతున్నారు. శుక్రవారం మధ్యాహ్నం ప్రసాద్ ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. హైదరాబాద్‌లో ఉంటున్న సోదరుల్లో ఒకరైన చిట్టిబాబు శనివారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

వ్యవసాయ బావిలో వ్యక్తి శవం

- కుళ్లిపోయిన స్థితిలో గుర్తు తెలియని మృతదేహం

హన్వాడ, ఫిబ్రవరి 10 : గుర్తు తెలియని వ్యక్తి(45) దాదాపు పదిరోజుల క్రితం వ్యవసాయ బావిలో పడి మృతి చెందిన సంఘటన మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండలం వేపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం ఉదయం గ్రామ శివారులోని సవార్లబావి వద్ద అటుగా ఉన్న రైతులకు దుర్వాసన వచ్చింది. దీంతో వారు బావిలో చూడగా శవం కనిపించింది. ఈ విషయం గ్రామస్థులందరికి తెలియడంతో పోలీసులకు సమాచారాన్ని అందించారు. ఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు శవాన్ని బయటకు తీశారు. మృతదేహాన్ని గ్రామస్థులెవరూ గుర్తు పట్టకపోవడంతో గుర్తు తెలియని వ్యక్తి శవంగా పోలీసులు కేసు నమోదు చేశారు. శరీరంపై ఉన్న ఆనవాళ్లను గుర్తించగా, మోచేతిపై బుచ్చయ్య అని పచ్చబొట్టుతో రాసి ఉంది. ఈ ఘటన దాదాపు పదిరోజుల క్రితం జరిగినట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. మృతదేహం కుళ్లిపోయింది. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు.

చికిత్స పొందుతూ వృద్ధుడి మృతి

ఊర్కొండ, ఫిబ్రవరి 10 : ఆత్మహత్యాయత్నం చేసిన వృద్ధుడు చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన నాగర్‌కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై వీరబాబు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మాదారం గ్రామానికి చెందిన ఎం.శ్రీనివాసులు(60) ఈనెల ఐదో తేదీన భార్యతో గొడవపడి ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నం చేశాడు. దాంతో కుటుంబ సభ్యులు గమనించి కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. వైద్యుల సూచనల మేరకు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తీసుకువెళ్లి చికిత్స అందిస్తుండగా శనివారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడి కుమారుడు చలపతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై పేర్కొన్నారు.

బైకు అదుపు తప్పి యువకుడికి గాయాలు

గండీడ్, ఫిబ్రవరి 10 : మోటర్‌సైకిల్ అదుపు తప్పి ఓ యువకుడికి గాయాలైన సంఘటన మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలం మొకర్లబాద్ గ్రామ సమీపంలో శనివారం చోటు చేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. గండీడ్ మండలం సల్కర్‌పేట్ గ్రామానికి చెందిన కృష్ణ అనే యువకుడు మహబూబ్‌నగర్ వైపు బైక్‌పై వెళ్తుండగా వాహనం అదుపు తప్పి కింద పడ్డాడు. ప్రమాదంలో తలకు, కాలుకు గాయాలయ్యాయి. 108కి సమాచారం అందించడంతో ఈఎంటీ లక్ష్మీనారాయణ, పైలెట్ అక్బర్ క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం మహబూబ్‌నగర్ జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు గ్రామస్థులు తెలిపారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

కల్వకుర్తి, ఫిబ్రవరి 10 : నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలో పేకాట ఆడుతున్న నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు కల్వకుర్తి ఎస్సై జి.మాధవరెడ్డి తెలిపారు. కల్వకుర్తి పట్టణంలో శనివారం కే.శ్రీను ఇంటి ముందు పేకాట ఆడుతున్నారన్న పక్కా సమాచారం మేరకు దాడులు నిర్వహించామన్నారు. పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.32వేల నగదు సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు.

కూలిన ఇంటి పైకప్పు

- కుటుంబీకులకు తప్పిన ప్రమాదం

రేవల్లి, ఫిబ్రవరి 10 : వనపర్తి జిల్లా రేవల్లి మండలం తలుపునూరు గ్రామంలో ఓ ఇంటి పైకప్పు కూలింది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు. గ్రామానికి చెందిన కొత్తకాపు వెంకట్‌రెడ్డి అనే రైతు శుక్రవారం భార్యతో కలిసి పొలం పనులకు వెళ్లాడు. ఇంట్లో కూతురు, మనువడు ఉన్నారు. శుక్రవారం రాత్రి ఏడు గంటల సమయంలో ఆకస్మాత్తుగా ఇంటి పైకప్పు కూలింది. ఆ సమయంలో ఇంట్లో కూతురు, మనువడు పక్కగదిలో ఉన్నారు. ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు. కూలిన పైకప్పు గదిలో సామాను, మంచం, బీరువా, ఫ్యాన్లు తదితర సామగ్రి విరిగి పోయి రూ.50వేల ఆర్థిక నష్టం వచ్చినట్లు బాధిత రైతు వెంకట్‌రెడ్డి శనివారం విలేకర్ల ముందు వాపోయాడు.



పామును మింగిన కప్ప

గట్టు, ఫిబ్రవరి 10 : సాధారణంగా పాము కప్పను మింగడం సహజం. కానీ ఇక్కడ మాత్రం కప్పనే పామును మింగిన ఆశ్చర్యకరమైన ఘటన జోగుళాంబ గద్వాల జిల్లా గట్టు మండలం లింగాపురం గ్రామ సమీపంలోని భీమరాయుడి ఆలయ ఆవరణలో శనివారం చోటు చేసుకుంది. ఆలయ ఆవరణలో చిన్నపాటి గుంతలో నుంచి పామును మింగుతూ ఓ కప్ప బయటకు వచ్చింది. పాము తలను మాత్రమే బయటకు ఉంచి తోక నుంచి మింగేసింది. గమనించిన కొందరు గ్రామస్థులు అరుదైన ఈ దృశ్యాన్ని తమతమ మొబైళ్లలో వీడియో తీశారు. కొద్దిసేపటికి కప్ప పామును బయటకు కక్కివేయగా పాము బతికిందని తెలిపారు. ఆశ్చర్యకరమైన ఘటనను చూసిన గ్రామస్థులు కలికాలం అంటే ఇదేనేమో అంటూ పలు విధాలుగా చర్చించుకున్నారు.

లింగాపురంలో భీమరాయుడి గుడి వద్ద పామును మింగుతున్న కప్ప



ఈవీఎంలను సిద్ధం చేయాలి

» కలెక్టర్ కోయ శ్రీహర్ష



ఈవీఎం గోడౌన్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 10 : రానున్న పార్లమెంట్ ఎన్నికల కోసం ఈవీఎంలను సిద్ధం చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోడౌన్‌లో నిర్వహిస్తున్న ఈవీఎం ప్యాడ్‌ల ఫస్ట్ లెవల్ చెకింగ్‌ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబంధించి ఏర్పాట్ల గురించి ఆరా తీశారు. ఎన్నికల సంఘం, మార్గ నిర్దేశాల మేరకు ఈవీఎం, వీవీ ప్యాట్ గోడౌన్‌ను తనిఖీ చేసిచ సమగ్ర నివేదిక పంపనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్, ఆర్డీవో రాంచందర్, జిల్లా అధికారులు ఉన్నారు.

పనులు ప్రారంభించాలి



పంచాయతీ డీఈ, ఏఈలతో సమీక్షిస్తున్న అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్

నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 10 : జాతీయ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన సీసీ రోడ్డు పనులను జిల్లాలోని అన్ని గ్రామాల్లో ప్రారంభించి పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని వీసీ హాల్‌లో ఉపాధి హామీ పథకం కింద మంజూరైన సీసీ రోడ్ల ప్రగతి పనులపై ఆయన పంచాయతీ డీఈ, ఏఈలతో సమీక్షించి, మాట్లాడారు. గ్రామాల్లో ప్రారంభం కాని సీసీ రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలని, ప్రారంభించిన పనులను వెటంనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ నెలాఖరు లోపు రోడ్డు పనులు పెండింగ్‌లో ఉంచకుండా చేపట్టాలని, అవసరమైన చోట సీసీ రోడ్లు, డ్రైనేజీలను నిర్మించాలని తెలిపారు. తప్పుడు సమాచారంతో ప్రగతి పనుల జాబితా ఇస్తే సహించేది లేదన్నారు. డీఆర్డీఏ గోపాల్, పంచాయతీ రాజ్ డీఈ, ఈఈలు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి



మాట్లాడుతున్న సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి రాము

నారాయణపేట, ఫిబ్రవరి 10 : కాంగ్రెస్ ప్రభుత్వం జీవో 69 అమలే చేసి, పేట - కొడంగల్ ఎత్తిపోతల పథకం చేపట్టడడం అభినందనీయం అని, భవిష్యత్‌లోనూ ఇచ్చిన హామీలు అన్ని అమలు చేయాలని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి రాము అన్నారు. నారాయణపేటలోని భగత్ సింగ్ భవన్‌లో సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డిని జీఓ 69 చేపట్టాలని కోరామని గుర్తు చేశారు. జీవో అమలుకు పేట, మక్తల్ ఎమ్మెల్యేలు కృషి చేశారని వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాస్‌లైన్ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్, నాయకులు యాదగిరి, రాము, ప్రశాంత్, నరసింహులు, నారాయణ పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



అవగాహన కల్పిస్తున్న కళా బృందం సభ్యులు

నారాయణపేట, ఫిబ్రవరి 10 : పోలీస్ కళా బృందం ఆధ్వర్యంలో శనివారం మండలంలోని కోటకొండలో సైబర్ నేరాలు, మత్తు పదార్థాల వల్ల కల్గే అనర్థాలు, అంటరాని తనం, మూఢ నమ్మకాలు, బాల్య వివాహాలు, షీ టీం, ట్రాఫిక్, సీసీ కెమెరాల ఏర్పాటు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930కి లేదా డయల్ 100కు కాల్‌చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని గ్రామస్థులకు సూచించారు. కార్యక్రమంలో కళా బృందం సభ్యులు సురేందర్ గౌడ్, శేఖర్, లింగన్న పాల్గొన్నారు.


దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి



పోస్టర్‌ను విడుదల చేస్తున్న ప్రజా సంఘాల నాయకులు

దామరగిద్ద, ఫిబ్రవరి 10 : దేశ వ్యాప్తంగా ఈనెల 16న జరిగే దేశవ్యాప్త గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయాలని ప్రజా సంఘాల నాయకులు కోరారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఆవరణలో రైతు, వ్యవసాయ కార్మిక సంఘం సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు నిరసిస్తూ కేంద్రం తీసుకొచ్చిన నల్ల చట్టాలను రద్దు చేయాలన్నారు. కార్మిక హక్కులను హరించే కార్మిక కోడ్ బిల్లును రద్దు చేయాలని, దేశ వ్యాప్తంగా జరుగు గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య, సీఐటీయూ మండల కార్యదర్శి జోషి, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు శివానంద్, వసంత బాయి, అంజిలమ్మ, కవిత, రాములమ్మ పాల్గొన్నారు.

శివ పార్వతుల పూజల్లో ఎమ్మెల్యే దంపతులు



పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే దంపతులు

నారాయణపేట, ఫిబ్రవరి 10 : నారాయణపేట అమరేశ్వర శివాలయంలో ఆదివారం జరిగే శివ పార్వతుల కల్యాణంలో భాగంగా శనివారం రాత్రి సీవీఆర్ బంగ్లాలో శివ పార్వతుల విగ్రహాలకు ఎమ్మెల్యే చిట్టెం పర్ణికా రెడ్డి డాక్టర్ విశ్వజిత్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శివస్వాముల ఆధ్వర్యంలో శివ పార్వతుల విగ్రహాలను పుర వీధుల గుండా ఊరేగింపుగా శివాలయానికి తీసుకెళ్లారు.

కాంగ్రెస్ నాయకుల

సంబురాలు

» సీఎం, ఎమ్మెల్యే చిత్ర పటాలకు క్షీరాభిషేకం

» పేట - కొడంగల్ ఎత్తిపోతల పథకానికి నిధుల మంజూరుపై హర్షం



మరికల్‌లో క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



ధన్వాడలో క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నారాయణపేట, ఫిబ్రవరి 10 : కాంగ్రెస్ నాయకుల సంబురాలు అంబరాన్నంటాయి. జీవో 69కు అనుబంధంగా జాయమ్మ చెరువు ఎత్తిపోతల పథకం అనుమతి ఇచ్చిన సందర్భంగా పేరపళ్ల మాజీ ఎంపీటీసీ సభ్యుడు శంకర్ ఆధ్వర్యంలో శనివారం గ్రామంలో సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఎంతో కాలంగా కన్న కలలు నేర వేరాయని ఏ సీఎం, ఎమ్మెల్యేలు చేయని పనిని సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి చేశారన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు నర్సింహులు గౌడ్, వెంకటప్ప, జైపాల్, మోహన్, నర్సిరెడ్డి పాల్గొన్నారు.

● ధన్వాడ : కొడంగల్ ఎత్తిపోతల పథకానికి కాంగ్రెస్ సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబురాలు జరుపుకుంటున్నారు. ఇందులో భాగంగా శనివారం మండల కేంద్రమైన ధన్వాడలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి, డీసీసీ మాజీ అధ్యక్షుడు కుంభం శివకుమార్‌రెడ్డి చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేశారు. అదే విధంగా దివంగత మాజీ ఎమ్మెల్యే చిట్టెం నర్సిరెడ్డి విగ్రహానికి సైతం క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు నరహరి, నాయకులు చీరాల సుధాకర్‌రెడ్డి, కందనూర్ రహిమన్‌ఖాన్, జట్రం లక్ష్మయ్య గౌడ్, జుట్ల ఆనంద్‌గౌడ్, నీరటి రాంచంద్రయ్య, శివరాములు, సంద లక్ష్మన్న, సంద నర్సిములు, నరేందర్‌గౌడ్, కెంచె రఘువీర్, కెంచె నరేందర్, ఖదీర్ పాషా, ఓగ్గు వెంకట్రాములు, అజిమోద్దీన్, యూసూఫ్, ఊసేనయ్య, దావరి బాబు, ఈరనాగుల శంకర్, పేద్మూతి గోపి కృష్ణ, వెంకటాపూర్ రాము, వెంకట్రాములు, వెంకటాపూర్ గోవర్ధన్‌గౌడ్ పాల్గొన్నారు.

● మరికల్ : నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోతల పథకం చేపట్టేందుకు జీవో 69 అమలుకు సీఎం రేవంత్‌రెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో ఇందిరా గాంధీ చౌరస్తాలో సీఎం, మంత్రి, పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షుడు కుంబం శివ కుమార్‌రెడ్డి చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండలాధ్యక్షుడు వీరన్న, సూర్యచంద్ర ఫౌండేషన్ ఛైర్మన్ సూర్యమోహన్‌రెడ్డి మాట్లాడుతూ రైతుల ఎన్నో సంవత్సరాల కళ నెరవేరడం శుభ సూచికం అన్నారు. పదేళ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యంతో నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోతల పథకం ఆగిందన్నారు. పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి కృషితో జీవో 69 సాధ్యమైంద న్నారు. ఈ ప్రాంత ముద్దు బిడ్డ రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన 60 రోజుల వ్యవధిలోనే నారాయణపేట - కొడంగల్, వికారాబాద్, తాండూర్, మక్తల్‌కు సంబంధించిన ప్రాంతాలు సస్యశ్యామలం కావడానికి 69 జీవోను అమలు చేయడం గర్వంగా ఉందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు యుద్ధ ప్రాతిపదికన అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో హరీశ్, వినుతమ్మ, గొల్ల కృష్ణయ్య, ఆనంద్ కుమార్, రామచంద్రి, గోవర్ధన్, అంజనేయులు, శ్రీకాంత్‌రెడ్డి, జంగిడి రాజు పాల్గొన్నారు.

● ఊట్కూర్ : ఎన్నో సంవత్సరాలుగా రైతులు ఎదురు చూస్తున్న పేట- కొడంగల్ ఎత్తిపోతల పథకానికి నిధులు మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ మండలంలోని బిజ్వార్ గ్రామంలో జల సాధన సమితి ఆధ్వర్యంలో బాణా సంచా కాల్చి సంబురాలు జరుపుకున్నారు. గ్రామంలోని బస్టాండ్ సెంటర్‌లో నాయకులు పాల్గొని ముఖ్యమంత్రి, నీటి పారుదల మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు హెచ్ నర్సింహ, చిన్న నర్సిములు, ఆశప్ప, గుడిసె రామాంజనేయులు, శివకుమార్, రమేష్, చిన్నరాజు పాల్గొన్నారు.



నారాయణపేటలో..

మద్దూర్ అభివృద్ధికి..

రూ.62 కోట్ల ప్రతిపాదనలు

» కాడా కింద ప్రతీ రోడ్డు డబుల్‌గా విస్తరణ » జడ్పీటీసీ సభ్యుడు రఘుపతిరెడ్డి



విలేకరుల సమావేశంలో పాల్గొన్న జడ్పీటీసీ సభ్యుడు రఘుపతిరెడ్డి

మద్దూర్, ఫిబ్రవరి 10 : మద్దూర్ పట్టణ అభివృద్ధికి రూ.62 కోట్ల ప్రతిపాదనలు కాడా అధికారికి ఇవ్వడం జరిగిందని జడ్పీటీసీ సభ్యుడు రఘునతిరెడ్డి అన్నారు. శనివారం మద్దూర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పీఏసీఎస్ ఛైర్మన్ నరసింహ, మండల నాయకులు వీరేశ్‌గౌడ్, రమేష్‌రెడ్డితో కలిసి మాట్లాడారు. కాడా కింద మండలంలోని సింగల్ రోడ్లన్నీ డబుల్‌గా మార్చేందు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఈ మేరకు రోడ్ల సర్వే ప్రక్రియ అధికారులు ప్రారంభించారన్నారు. గతంలో మద్దూర్‌లో మోడల్ స్కూల్ నిర్మాణానికి రేవంత్‌రెడ్డి సొంత నిధులతో తీసుకున్న ఐదెకరాల భూమిలో రూ.20 కోట్ల వ్యయంతో గురుకుల పాఠశాల, కళాశాల నిర్మాణం చేట్టేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. అలాగే మద్దూర్‌లోని వివిధ రోడ్లను పాత బస్టాండ్ చౌరస్తా నుంచి ఒక కిలో మీటర్ నుంచి 1.5 కి.మీ మేర విస్తరణకు జరగనున్నట్లు వారు వెల్లడించారు. వీటితో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పంపడం జరగిందన్నారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన ఎన్నికల హామీ ప్రకారం మద్దూర్‌ను మునిసిపాలిటీగా అప్‌గ్రేడ్ చేయడంతో పాటు డిగ్రీ కళాశాల, స్టేడియం ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకోనున్నట్లు వారు వెల్లడించారు. జీవో 14 కింది పేట - కొడంగల్ లిఫ్టు ఇరిగేషన్‌కు ప్రభుత్వం రూ.2,945 కోట్లు కేటాయించడంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గంలోని అన్ని మండలాల రూపు రేఖలు మారుతాయని తెలిపారు. ఈ సమావేశంలో పీఏసీఎస్ అధ్యక్ష డు నర్సింహా గౌడ్, తాలూకా అధ్యక్షడు వీరేశ్ గౌడ్, రమేశ్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు జనార్ధన్, రవికుమార్, అబ్దుల్ రహీం, చంద్రమౌలి, బాబు, నిడ్గింత విజయ్ తదితరులు పాల్గొన్నారు.

కనీవినీ ఎరుగని రీతిలో కొడంగల్ అభివృద్ధి

» రూ.200 కోట్లతో బీటీ రోడ్లు మంజూరు



విలేకరుల సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

కోస్గి రూరల్, ఫిబ్రవరి 10 : కనీవినీ ఎరుగని రీతిలో కొడంగల్ నియోజకవర్గం అభివృద్ధి చెందనుందని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రఘువర్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం కోస్గి పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొడంగల్ నియోజకవర్గానికి సుమారు రూ.200 కోట్లతో బీటీ రోడ్లు మంజూరయ్యాయని, అందులో భాగంగా కోస్గి ఉమ్మడి మండలానికి సుమారు రూ.55 కోట్లు బీటీ రోడ్లు వచ్చాయన్నారు. నాచారం సర్జాఖాన్‌పేట్ బీటీ రోడ్డు, కడంపల్లి నుంచి హన్మాన్‌పల్లి రోడ్డులో బ్రిడ్జి నిర్మాణం, దుద్యాలబేట్ నుంచి లోదీపూర్ ముంగిమళ్ల బీటీ రోడ్డు అప్పాయిపల్లి, గుండుమల్, కుమ్మరికుంట తండా ఇలా నియోజకవర్గంలో ఎన్నో బీటీ రోడ్లు మంజూరయ్యాయని అన్నారు. కొడంగల్ ఎమ్మెల్యే అభ్యర్థి ముఖ్యమంత్రి కావడం గర్వకారణమని, ఇక నుంచి కొడంగల్ నియోజకవర్గం కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చెందనుందన్నారు. ఇందులో భాగంగానే బీటీ రోడ్లు మంజూరయ్యాయని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన ఈ కొడంగల్ ఇక అభివృద్ధి పథంవైపు పరుగులు పెట్టనుందన్నారు. మొదటగా బీటీ రోడ్లు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గిరివర్ధన్‌రెడ్డి, కౌన్సిలర్లు మాస్టర్ శ్రీనివాస్, ఇద్రిస్, బాబునాయక్, నాయకుడు మల్లేష్ పాల్గొన్నారు.

ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు

కృష్ణ, ఫిబ్రవరి 10 : మండలంలోని గుడెబల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఏఎస్ఐ సురేందర్ ఆధ్వర్యంలో ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఉన్నా, వేధింపులు, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ చేసిన ఒక పేపర్‌లో రాసి బాక్స్‌లో వేయాలన్నారు. ఈ ఫిర్యాదు లను సంబంధిత ఎస్‌హెచ్‌వోల ద్వారా ఎస్పీ కార్యాలయం తరలించి, రాసిన వారి వివరాలను గోప్యంగా ఉంచి అట్టి ఫిర్యా దులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

భవానీ మాతకు ప్రత్యేక పూజలు

ధన్వాడ, ఫిబ్రవరి 10 : మండల కేంద్రంలోని అంబాభవానీ మాత ఆలయంలో శనివారం భవానీమాత పూజ నిర్వహించారు. హిందూ జన జాగరణ ఆధ్వర్యంలో భవానీమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, భజనలు చేశారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఉపాధ్యాయులు సత్యనారాయణ, నీరటి నారా యణ మాట్లాడుతూ మన సంస్కృతిని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. కార్యక్రమంలో అశ్విని సత్యనాయణ, నర్సింగ్‌రావు, అశ్విని సూరి, ప్రభాకర్‌రావు, అశ్విని లక్ష్మన్న, అశ్విని రాము పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

మద్దూర్, ఫిబ్రవరి 10 : పురుగుల మందు తాగి ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని ఖాజీపూర్‌లో శనివారం చోటు చేసుకుంది. హెడ్‌కానిస్టేబుల్ భీమయ్య కథనం ప్రకారం గ్రామానికి చెందిన హన్మంతు (45) మద్యానికి బానిసై ఏ పని చేయకుండా ఉండేవాడని, ఇళ్లు గడవని పరిస్థితి నెలకొనడంతో మనస్తాపానికి గురై పొలం దరగ్గర పురుగుల మందు తాగాడు. గమనించిన చుట్టు ప్రక్కల వారు కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా మద్దూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడి నుంచి నారాయణపేట ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స నిమిత్తం మహబూబ్‌నగర్‌కు తరలించగా చికిత్స పొందుతు శనివారం మృతి చెందినట్లు హెడ్‌కానిస్టేబుల్ తెలిపారు. భార్య అనంతమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అధ్వానంగా గ్రామీణ రోడ్లు



అధ్వానంగా మారిన బీటీ రోడ్డు

మాగనూరు, ఫిబ్రవరి 10 : మండలంలోని పలు గ్రామాల రోడ్లు అధ్వానంగా మారడంతో ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. పలుమార్లు అధికారులు, పాలకులకు వివరించినా పట్టించుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రం నుంచి వర్కూరు, నేరడుగం, ఉజ్జల్లి, నేరడగందొడ్డి గ్రామాలకు బీటీ రోడ్డు గుంతలుగా మారి ఇబ్బందికరంగా మారిందని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. అదే విధంగా మండల కేంద్రం నుంచి పది కిలో మీటర్ల దూరంలో సింగిల్ బీటీ రోడ్డును కొన్ని సంవత్సరాల క్రితం వేయగా, ఇసుక టిప్పర్లు తిరగడంతో రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. 167వ జాతీయ రహదారి నుంచి వద్వాటు, అడవి సత్యారం, కొల్పూరు, మందిపల్లి, పుంజనూరు గ్రామాల బీటీ రోడ్లు కూడా పూర్తిగా ధ్వంసమయ్యాయని ఆయా గ్రామాల ప్రజలు పేర్కొన్నారు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం రవాణా సౌకర్యం మెరుగుపరచడం కోసం రోడ్డు మరమ్మతులు చేపట్టాలని కోరారు. ఈ క్రమంలో రైతులు పండించిన పంటలను ఇతర ప్రాంతాలకు తీసుకెళ్లి అమ్ముకొనుటకు అతి కష్టం మీద మార్కెట్లకు తరలించి ధాన్యాన్ని విక్రయిస్తున్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌లో క్రీడాకారుల ప్రతిభ



రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పతకాలతో విద్యార్థులు

నారాయణపేట, ఫిబ్రవరి 10 : భద్రాద్రి కొత్తగూడెంలో జరిగిన రాష్ట్ర సబ్ జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ పోటీల్లో జిల్లా అథ్లెటిక్స్ జట్టు అండర్ 8, 12 విభాగాల్లో క్రీడాకారులు పాల్గొని ప్రతిభ కనబరిచారు. అండర్ 12 బాయ్స్ విభాగం 100 మీటర్లలో శివ లింగప్ప, లాంగ్ జంప్‌లో విష్ణు రజత పతకాలు సాధించగా, అండర్ 8 బాలికల విభాగంలో 100 మీటర్ల పరుగు పందెంలో అశ్విని వెండి పతకం, 600 మీటర్లలో రాజేశ్వరి వెండి పతకం సాధించింది. రాష్ట్ర స్థాయిలో పథకాలు రావడం పట్ల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమణ, ఉపాధ్యక్షుడు నందు, అమరేష్, కోచ్‌లు జగదీశ్, హరిక దేవి, భరత్ శనివారం క్రీడాకారులను అభినందించారు.

కోస్గి ఎస్ఐ బదిలీ

కోస్గి రూరల్, ఫిబ్రవరి 10 : కోస్గి ఎస్ఐ శ్రీనివాసులు బదిలీ అయ్యారు. ఈ మేరకు శనివారం ప్రభుత్వం ఆయనను నారాయణపేట వీఆర్‌కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కోస్గికి శేఖర్ గౌడ్‌ను ఎస్ఐగా నియమిస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి. త్వరలో నూతన ఎస్ఐ బాధ్యతలు స్వీకరించనున్నారు.

'గౌడ సంఘం జిల్లా కార్యవర్గం రద్దు'

నారాయణపేట, ఫిబ్రవరి 10 : నారాయణపేట జిల్లా గౌడ సంఘం కార్యవర్గాన్ని రద్దు చేస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు మనోహర్ ప్రసాద్‌గౌడ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. త్వరలో కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకుంటామని ఆయన తెలిపారు.

పీవీకి భారత రత్న ఇవ్వడంపై హర్షం

నారాయణపేట, ఫిబ్రవరి 10 : భారత దేశ మాజీ ప్రధాని, ఆర్థిక సంస్కర్త పీవీ నరసింహారావు భారత ప్రభుత్వం అత్యున్నత భారత రత్న పురస్కారం ఇవ్వడం పట్ల కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్ శనివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీవీ నరసింహారావు సేవలను గుర్తించి, భారత రత్న పురస్కారం ఇవ్వడం అభినందనీయం అన్నారు.

జోరుగా ధాన్యం విక్రయాలు

నారాయణపేట, ఫిబ్రవరి 10 : నారాయణపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో శనివారం ధాన్యం విక్రయాల జోరు కొనసాగింది. వేరు శనగలు 2,037 క్వింటాళ్లు విక్రయానికి రాగా, క్వింటాలుకు ధర గరిష్ఠంగా రూ.6,780, కనిష్ఠంగా రూ.3,501, రమారమిగా రూ.6,629 పలికింది. శనగలు 16 క్వింటాళ్లు విక్రయానికి రాగా, క్వింటాలుకు ధర గరిష్ఠంగా రూ.6,489, కనిష్ఠంగా రూ.6,255, రమారమిగా రూ.6,479, పెసర్లు క్వింటాలు రాగా, గరిష్ఠ, కనిష్ఠంగా రూ.8,085 పలికింది. ఎర్ర కందులు 23 క్వింటాళ్లు విక్రయానికి రాగా, క్వింటాలుకు ధర గరిష్ఠంగా రూ.10,480, కనిష్ఠంగా రూ.9,155, తెల్ల కందులు 11 క్వింటాళ్లు రాగా, క్వింటాలుకు ధర గరిష్ఠంగా రూ.11,009, కనిష్ఠంగా రూ.9,909, రమారమిగా రూ.9,909 పలికింది.

సీఐ భగవంత్‌రెడ్డికి సన్మానం



సీఐని సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నారాయణపేట, ఫిబ్రవరి 10 : నారాయణపేట సీఐగా బాధ్యతలు చేపట్టిన భగవంత్‌రెడ్డిని శనివారం సీఐటీయూ అధ్యక్ష కార్యదర్శులు వెంకట్రామ్‌రెడ్డి, బాల్‌రామ్, ఉపాధ్యక్షుడు జోషి కలిసి మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా కాంగ్రెస్ నాయకులు మనోహర్ ప్రసాద్‌గౌడ్, సుదర్శన్, రాంరెడ్డి కలిసి పూలమొక్కను అందించి శాలువాతో సత్కరించారు.

సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోవద్దు

» ఎస్పీ యోగేష్ గౌతమ్

నారాయణపేట, ఫిబ్రవరి 10 : సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరగాళ్లు చూపే మోస పూరిత ఆశలకు గురై మోసపోవద్దని ఎస్పీ యోగేష్ గౌతమ్ శనివారం ఒక ప్రకటనలో జిల్లా ప్రజలను కోరారు. సైబర్ నేరగాళ్లు అనేక రకాలుగా ప్రజలను మోసం చేస్తున్నారని, అధికారుల ఫొటోలను వాట్సాప్ డీపీలుగా మార్చుకొని కింది స్థాయి ఉద్యోగులను డబ్బులు పంపమని వాట్సాప్ మేసెజ్ చేస్తున్నారని, అలాంటి వాటిని నమ్మవద్దని సూచించారు. ఆన్‌లైన్ లోన్స్ యాప్‌లను మీ ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసినప్పుడు ఫోన్‌లోని అన్ని ఫోన్ నంబర్లు ఫొటోలు, వ్యక్తిగత వివరాలు యాప్ వారు మీ అనుమతి లేకుండా తీసుకుంటారన్నారు. తర్వాత మీరు తీసుకున్న లోన్ తిరిగి కట్టినా ఎక్కువ డబ్బులు కట్టమని వివరాలతో వేధింపులకు గురి చేస్తారన్నారు. ఆన్‌లైన్ యాప్స్ ద్వారా లోన్స్ తీసుకోవద్దని సూచించారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరాలకు గురైతే 1930 కి లేదా డయల్ 100కు సమాచారం ఇవ్వాలన్నారు. కస్టమర్ కేర్ నంబర్లు సంబంధిత వెబ్‌సైట్ నుంచి మాత్రమే తీసుకోవాలని, సైబర్ నేరగాళ్లు గూగుల్‌లో నకిలీ కస్టమర్ కేర్ నంబర్ నుంచి సైబర్ మోసాలకు పాల్పడుతున్నారన్నారు. లక్కీడ్రాలో గిఫ్టులు గెలుపొందారని, ఆన్‌లైన్‌లో తక్కువ ధరకే వాహనాలు, వస్తువులు దొరుకుతున్నాయని మోసం చేస్తారని వీటిని నమ్మొద్దన్నారు.

కొనసాగిన కాంప్లెక్స్ సమావేశం

మరికల్, ఫిబ్రవరి 11 : మండల కేంద్రంలో శనివారం కాంప్లెక్స్ సమావేశం కొనసాగింది. ఈ సందర్భంగా మండలంలోని కన్ననూర్ ఉన్నత పాఠశాలలో నర్వ, ధన్వాడ, మరికల్ మండలాల భౌతిక శాస్త్రం బోధించే ఉపాధ్యాయులకు మరికల్ మండలంలోని ఉన్నత పాఠశాలలో ఆంగ్లం బోధించే ఉపాధ్యాయులకు సముదాయ సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశంలో అకాడమిక్ స్టాండర్స్, పదో తరగతి లక్ష్య కార్యక్రమం, ఉన్నతి కార్యక్రమం అమలు, విద్యార్థులకు కార్యాచరణ ప్రణాళికా మాదిరి పాఠ్యాంశం తదితర అంశాలపై చర్చించారు. అదే విధంగా నిలువు రాళ్లు అనే మాస పత్రికను ఆవిష్కరించుకుని ఈ పత్రికలో ప్రతీ పాఠశాలలో జరిగే విద్యాభివృద్ధి కార్యక్రమాలు ప్రచురించడంతో విద్యార్థుల్లో నైపుణ్యం పెంపొందించడంలో ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి, దత్తాత్రేయ, ఆర్పీలు వెంకట్‌రెడ్డి, మదన్‌రావు, సురేష్, సీఆర్పీ శివకుమార్, అరుణ మరియు ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.